


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 27-08-2023 సంపుటి : 05 సంచిక : 03 పేజీలు : 8 వెల : రూ 3-00

## అందుకే 'శివశక్తి' పేరు సూచించా: మోదీ



దిల్లీ: ( చంద్రయాన్-3 దిగిన ప్రదేశానికి శివశక్తి పేరు సూచించడం వెనక ఉన్న కారణాన్ని ప్రధాని మోదీ వివరించారు. బెంగళూరు నుంచి దిల్లీ చేరుకున్నఆయన..విమానాశ్రయం వెలుపల భాజపా నేతలు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు."చంద్రయాన్-3 దిగిన ప్రాంతానికి శివశక్తి అని పెట్టాం. మనం శివ అనే పదాన్ని శుభంగా భావిస్తాం. దేశంలోని నారీ మణుల గురించి మాట్లాడే సమయంలో శక్తి పదాన్ని వాడుతాం. ఆ పేరు వెనక ఉద్దేశం అదే. అలాగే చంద్రయాన్-2 క్రాష్ ల్యాండ్ అయిన ప్రదేశానికి గుర్తింపునిస్తూ దానిని 'తిరంగా పాయింట్' అని పిలుచుకుందాం" అని అన్నారు. 'నేను బ్రిక్స్ సదస్సు కోసం దక్షిణాఫ్రికా వెళ్లాను. ఆ సమయంలో చంద్రయాన్-3 విజయంపై ప్రపంచ దేశాల నుంచి ఎన్నో అభినందన సందేశాలు వచ్చాయి' అని చెప్పారు. 'జీ20 సదస్సు నేపథ్యంలో దిల్లీ ప్రజలకు మరింత బాధ్యతలు ఉన్నాయి. సెప్టెంబర్ 5 నుంచి 15 వరకు భారీ సంఖ్యలో అతిథులు రానున్నారు. ట్రాఫిక్ నిబంధనల్లో మార్పులు రానున్నాయి. దాని వల్ల మీకు అసౌకర్యం కలగొచ్చు. ఈ విషయంలో నేను మీకు ముందుగానే క్షమాపణలు తెలియజేస్తున్నాను' అని అన్నారు.ఇదిలా ఉంటే.. మోదీ మాట్లాడుతున్న సమయంలో ఓ వ్యక్తి అస్వస్థతకు గురయ్యారు. దీనిని గమనించిన ప్రధాని.. తక్షణమే తన వ్యక్తిగత వైద్యులకు సూచన చేశారు. ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని ఆదేశించారు.

# జగన్‌ను చూసి ప్రజాస్వామ్యం సిగ్గుపడుతోంది: చంద్రబాబు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో తప్పుడు సర్వేలతో ప్రజలను మభ్యపెడుతూ.. వైకాపా బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తోందని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. తన 45 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో ఇలాంటి అమానుషమైన, పనికిమాలిన ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదన్నారు. రాజకీయ కక్ష సాధిస్తూ ఎక్కడికక్కడ విధ్వంసం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో నూటికి నూరు శాతం చిత్తుచిత్తుగా వైకాపా ఓడిపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు."జగన్ పని అయిపోయింది. మరో ఆరు నెలల్లో ఇంటికి పోవడం ఖాయం. జగన్‌ను చూసి ప్రజాస్వామ్యం సిగ్గుపడుతోంది. జగన్‌ను భరించే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరు. దేవుడు స్క్రిప్ట్ తిరగరాశాడు. అదే వైకాపా పతనం. ప్రజల్లో మమేకమై వైకాపా ఆగడాలు అరికడతాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓటర్లు తెదేపా వైపే ఉన్నారు. ప్రకారం రానున్న ఎన్నికల్లో తెదేపాకు 15 ఎంపీ స్థానాలు రావడం ఖాయం. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా తెలుగుదేశం పార్టీ నిలిచింది. నాలుగున్నర ఏళ్లలో ఏం నష్టపోయామో ప్రజలకు చెప్పాలి. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలంతా మాతో కలిసి రావాలి. నిన్నిక భరించలేం.. బై బై జగన్ .. ఇదే అందరి నినాదం కావాలి. ఇసుక దోపిడీకి వ్యతిరేకంగా ఎల్లుండి నుంచి ఆందోళనలు. జగన్, పెద్దిరెడ్డి, జే-గ్యాంగ్.. రూ.40వేల కోట్ల విలువైన ఇసుక దోచేశారు. 98శాతం హామీలు అమలు చేశామంటూ వైకాపా చెప్పేవన్నీ అబద్ధాలే. తితిదే బోర్డు సభ్యులుగా నేరగాళ్లకు స్థానం కల్పిస్తారా? జగన్ మళ్లీ వస్తే రాష్ట్ర పరిస్థితి ఏంటో ప్రజలకు వివరించాలి. బాబు భరోసా.. భవిష్యత్తుకు గ్యారెంటీ.. అనేదే మన నినాదం" అని చంద్రబాబు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.

## సీఎం జగన్ నొక్కే బటన్‌కు కరెంట్ లేదు: నారా లోకేశ్



నూజివీడు: సీఎం జగన్ నొక్కే బటన్‌కు కరెంట్ లేదని.. కరెంట్ లేని బటన్ ఎన్నిసార్లు నొక్కినా డబ్బులు పడవంటూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు.నూజివీడు నియోజకవర్గం ముసునూరు గ్రామస్థులతో ఆయన రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల జేబులకు చిల్లు ఎలా పొడవాలని చూసే పెత్తందారు సైకో జగన్ అంటూ లోకేశ్ ధ్వజమెత్తారు. వైకాపా పాలనలో అప్రకటిత కరెంటు కోతలతో రాష్ట్రమంతా చీకట్లు అలముకున్నాయన్నారు. వ్యవసాయం, పరిశ్రమలకు కరెంటు కోతలు శాపంగా మారాయన్నారు. సైకో సీఎం చర్యలతో ఏపీ పరువు పోయిందని విమర్శించారు.నూజివీడు ఎమ్మెల్యే కొడుకు మహా కేటు అని, నియోజకవర్గంలో ఎక్కడ చూసినా భూ కబ్జాలు, మట్టి దోపిడీనేనని లోకేశ్ ఆరోపించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశారని గ్రామ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు

## తితిదే బోర్డు రాజకీయ పునరావాస కేంద్రమని మళ్లీ నిరూపించారు: పురందేశ్వరి



అమరావతి : తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పాలకమండలి నియామకాలపై ఏపీ భాజపా అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తితిదే బోర్డు రాజకీయ పునరావాస కేంద్రమని మళ్లీ నిరూపించారని విమర్శించారు.బోర్డు సభ్యులుగా శరత్ చంద్రారెడ్డి, కేతన్ దేశాయ్ నియామకమే ఇందుకు నిదర్శనమన్నారు. దిల్లీ మద్యం స్కామ్‌లో శరత్‌చంద్రా రెడ్డి పాత్రధారిగా ఉన్నారని ఆమె ఆరోపించారు. ఎంసీఐ స్కామ్‌లో దోషిగా తేలి కేతన్ దేశాయ్ పదవి కోల్పోయారన్నారు. తిరుమల పవిత్రతకు మచ్చ తెచ్చే ఈ విధానాన్ని భాజపా ఖండిస్తోందని పురందేశ్వరి తెలిపారు.తితిదే పాలకమండలి సభ్యుల నియామకాల్లో సామాజిక సమతుల్యత దెబ్బతిందని భాజపా అధికార ప్రతినిధి లంకా దినకర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి తిరుమల శ్రీవారి సేవ కన్నా.. తన సొంతవారి సేవ ప్రాధాన్యం అయిందని దుయ్యబట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాశస్త్యాన్ని దెబ్బతీయడం రాష్ట్ర ప్రభుత్వానికి నిత్యకృత్యం అయిందని ధ్వజమెత్తారు. మద్యం కుంభకోణంలో నిందితుడు శరత్ చంద్రారెడ్డికి, అనేక మంది ఆరోపణలు ఎదుర్కొంటున్న కళంకితులకు పదవులను కట్టబెట్టారని ఆరోపించారు.

## నైజీన్ సరస్సులో సోనియా గాంధీ ప్రయాణం



శిమ్లా: జమ్ముకశ్మీర్‌లో పర్యటిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియాగాంధీ తాజాగా శ్రీనగర్‌లోని నైజీన్ సరస్సులో బోటు షికారు చేశారు.దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అయితే ఇది కేవలం కుటుంబ పర్యటన మాత్రమేనని, ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ కూడా ప్రస్తుతం శ్రీనగర్‌లోనే ఉన్నారు. ఇటీవల లద్దాఖ్‌లో పర్యటించిన ఆయన.. శుక్రవారం ఉదయం కార్గిల్‌లో బహిరంగ ర్యాలీని పూర్తి చేసుకొని శ్రీనగర్‌కు చేరుకున్నారు. మరోవైపు ఆయన సోదరి ప్రియాంక గాంధీ, తన భర్త రాబర్ట్ వాద్రాతో కలిసి శ్రీనగర్‌కు చేరుకోనున్నారు. వీరంతా రెండు రోజుల పాటు శ్రీనగర్‌లో గడిపి అక్కడి నుంచి గుల్మార్గ్‌కు వెళతారు. గత కొన్నేళ్లుగా శ్రీనగర్‌లోని 'రైన్‌వారి' ప్రాంతంలోని ఓ హోటల్‌లో రెండు రాత్రులు నిద్ర చేయడం ఈ కుటుంబానికి సెంటిమెంట్‌గా వస్తోంది. అయితే, ఈ సారి రాహుల్ గాంధీ నైజీన్ సరస్సులోని బోట్ హౌస్‌లో ఉంటారని సమాచారం. మిగతా కుటుంబ సభ్యులు మాత్రం వారి సెంట్‌మెంట్ మేరకు పాత హోటల్‌లోనే బస చేయనున్నారు.

# పెద్ద కొట్టాల గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల ఆకస్మిక తనిఖీ

### ఆర్బికే, సచివాలయ సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 26 విభారె న్యూస్ :రైతు భరోసా కేంద్రాల పరిధిలో రైతులు వేసిన ప్రతి పంటను ఈ క్రాఫ్ బుకింగ్ చేయాలని గ్రామ వ్యవసాయ సేవకులను జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. శనివారం నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామంలోని రైతు భరోసా కేంద్రం, సచివాలయ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్ర పరిధిలో ఎంత మంది రైతులు పంట సాగు చేసుకున్నారు... ప్రధానంగా ఏ ఏ పంటలు వేశారనే వివరాలను విలేజ్ అసిస్టెంట్ ను ప్రశ్నించగా ఆర్బికె పరిధిలో 250 ఎకరాలకు గాను 150 ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేసుకున్నారని కలెక్టర్ నివేదించారు. రసాయనక ఎరువులు, బయో పెస్టిసైడ్స్ తదితర ఫిర్యాదులపై కలెక్టర్ ఆరా తీశారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ గ్రామ సచివాలయాన్ని సందర్శించి హాజరు పట్టిక తో పాటు స్పందనకు సంబంధించిన రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. బడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే) డేటాను పర్యవేక్షిస్తూ 54 మందికి బ్లాక్ టిక్ ఉండడానికి గల కారణాలేంటని వెల్ఫేర్ అసిస్టెంట్ ను ప్రశ్నించగా చైల్డ్ ఐడి లేని కారణంగా బ్లాక్ టిక్ ఉందని కలెక్టర్ కు నివేదించారు. గుర్తించిన పిల్లలకు చైల్డ్ ఐడి ఎందుకు లేదని సిఆర్పి, ఎంఈఓ ను కలెక్టర్ ప్రశ్నించగా నీళ్లు నమలడంతో



ఇద్దరిపై కలెక్టర్ సీరియస్ అవుతూ విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. డ్రాప్ అవుట్ పిల్లలను పాఠశాలల్లో చేర్పించడంతోపాటు వికలాంగత్వ పిల్లలను చైల్డ్ భవిత సెంటర్లలో చేర్పించాలన్న చేర్పించాలన్నారు. డ్రాప్ అవుట్స్ ను ఓపెన్ స్కూల్స్ తో పాటు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలో కూడా చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటి ఓటరు జాబితా పరిశీలనలో ఒక ఇంట్లో పది మంది ఓటర్ల కన్నా ఎక్కువ ఉన్న గృహాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు.

## తమిళనాడు లో ఘోర రైలు ప్రమాదం

మదురై: మదురై రైల్వే స్టేషన్ లో ఆగి ఉన్న రైలు బోగీ (ప్రైవేటు పార్టీ కోచ్)లో అగ్నిప్రమాదం సంభవించింది. శనివారం తెల్లవారుజామున 5.15 గంటల ప్రాంతంలో జరిగిన ఈ దుర్ఘటనలో 9 మంది దుర్మరణం చెందారు. రైల్లోకి అక్రమంగా తీసుకొచ్చిన సిలిండర్ పై టీ చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు దక్షిణ రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ ప్రైవేటు పార్టీ కోచ్ ఆగస్టు 17న ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూ నుంచి తన ప్రయాణాన్ని ప్రారంభించింది. శుక్రవారం నాగర్‌కోయిల్ జంక్షన్ వద్ద దీన్ని పునలూరు-మదురై ఎక్స్‌ప్రెస్ రైలుకు అటాచ్ చేశారు. నిన్న రాత్రి మదురై రైల్వే స్టేషన్ వద్ద దీన్ని డిటాచ్ చేసి స్టాబ్లింగ్ లైన్‌లో నిలిపి ఉంచారు.అయితే, ఈ ప్రైవేట్ పార్టీ కోచ్‌లో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు రైల్లోకి రహస్యంగా గ్యాస్ సిలిండర్‌ను తీసుకొచ్చారు. శనివారం తెల్లవారుజామున దానిపై టీ చేస్తుండగా అది ఒక్కసారిగా పేలింది. దీంతో మంటలు



చెలరేగాయి. చూస్తుండగానే బోగీ అంతా వ్యాపించాయి. మంటలను గుర్తించిన కొంతమంది ప్రయాణికులు వెంటనే బోగీ నుంచి కిందకు దిగారు.సమాచారమందుకున్న రైల్వే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. ఈ ఘటనలో 9 మంది మృతిచెందగా.. మరో 20 మంది గాయపడ్డారు. ప్రమాద సమయంలో బోగీలో 65 మంది ఉన్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ఘటనపై దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.ఘటనపై రైల్వే శాఖ తీవ్రగ్ర్భాంతి వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ ప్రైవేటు పార్టీ కోచ్‌ను ఐఆర్‌సీటీసీ పోర్టల్ నుంచి ఎవరైనా బుక్ చేసుకోవచ్చు. అటు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా మృతుల కుటుంబాలకు రూ.3లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

# సంపాదకీయం

ఆదివారం 27-08-2023

## మళ్లీ తెరపైకి కావేరి వివాదం

అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాలు తలనొప్పిగా తయారయ్యాయి. కర్నాటక తమిళనాడు రాష్ట్రాల మధ్య కావేరి జలాల వివాదం చిరకాలంగా ఏటా రగులుతూనే వుంది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల పంపిణీ వివాదం, కృష్ణ నదీ లోయ బయటనున్న రాయలసీమకు నీరు మళ్ళించుకుపోడంపై పేచీ తెలిసినవే. జల వనరుల పంపిణీపై నియమించే ట్రిబ్యునళ్ళ తీర్పులు వెలువడడానికి ఏళ్ళూ పూళ్ళూ పట్టిపోడం, అవి వెలువడ్డ తర్వాత కూడా వివాదంలోని రాష్ట్రాలన్నింటికీ అంగీకారం కాకపోడం చిరకాలంగా కొనసాగుతున్న సమస్యే. కావేరి జలాల విషయంలో కర్నాటక తమిళనాడు మధ్య తాజాగా వివాదం రగులుతున్నది. వర్షాలు తగినంతగా కురిసి నదీలో నీరు పుష్కలంగా వున్నప్పుడు ఏ పేచీ తలెత్తదు. అంతా ప్రశాంతంగా వుంటుంది. కాని ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు కురవకుండా నదిలో లోటు ఏర్పడినప్పుడే రగడ ఏర్పడుతుంది. ఈ ఏడాది కర్నాటకలో లోటు వర్షపాతం వల్ల కావేరిలో ప్రవాహం తగ్గిపోయిందని సమాచారం.జూన్ నుంచి ఆగస్టు 17 వరకు 587.9 మి.మీ వర్షం కురవాల్సి వుండగా, 499.4 మి.మీ మాత్రమే పడిందని చెబుతున్నారు. రుతుపవనాల వైఫల్యం వల్ల ఈ ఎద్దడి సంభవించిందని తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో కర్నాటక నుంచి తగినంతగా నీటి విడుదలకు ఆదేశాలు జారీ చేయాలంటూ తమిళనాడు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దానితో కర్నాటక కూడా అత్యున్నత న్యాయస్థానంలో అప్పీలు దాఖలు చేసింది. ఏటా వివాదం తలెత్తినప్పుడల్లా తాత్కాలిక పరిష్కారాలతో సరిపుచ్చుకోడం వల్ల ఈ పేచీ మళ్ళీ మళ్ళీ రగులుతున్నది. రోజుకి 24000 క్యూసెక్కుల కావేరి నీటిని విడుదల చేసేలా కర్నాటకను ఆదేశించాలని తమిళనాడు సుప్రీంకోర్టును కోరింది. మామూలు వర్షపాతం కురిసి కావేరిలో ప్రవాహం బాగా వున్నప్పుడు తమిళనాడు ఈ విధంగా కోరడం న్యాయమవుతుంది గాని ఈ ఏడాది పరిస్థితి భిన్నంగా వుందని కర్నాటక న్యాయస్థానానికి తెలియజేసింది. ఈ ఏడాది నదిలో 28.849 టిఎంసిల నీరు లోటుగా వుందని వివరించింది. తమిళనాడులో సాధారణ వర్షపాతం రికార్డయినప్పటికీ కర్నాటకను లోటు పీడిస్తున్నదని చెబుతున్నారు.తమిళనాడుకు రోజూ 10 వేల క్యూసెక్కుల నీటిని 15 రోజుల పాటు విడుదల చేయాలని కావేరి జల నిర్వహణ సంస్థ కర్నాటకను ఆదేశించింది. ఈ నిర్ణయాన్ని పునః పరిశీలించాలని కర్నాటక వేడుకొన్నది. ఈ నేపథ్యంలో ఈ వివాదంపై విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు ప్రకటించింది. తమిళనాడు 69.777 టిఎంసిల నీటిని దుర్వినియోగం చేస్తున్నదని కర్నాటక న్యాయస్థానానికి ఫిర్యాదు చేసింది. సుప్రీంకోర్టు విచారణలో ఏమి తేలుతుందో, దాని తీర్పు ఎలా వుంటుందో అనే దానిని పక్కనపెడితే ఈ వివాదం రాజకీయ మలుపులు కూడా తిరగడం గమనించవలసిన విషయం. తమిళనాడు పాలక పక్షం డిఎంకె, కర్నాటక అధికార పక్షం కాంగ్రెస్ ప్రతిపక్ష కూటమి 'ఇండియా'లో భాగస్వాములు కావడం వల్ల సిద్ధరామయ్య ప్రభుత్వం తమిళనాడు పట్ల అనుకూలంగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నదని కర్నాటక ప్రతిపక్షాలు బిజెపి, జెడి(ఎస్) ఆరోపించాయి. బెంగళూరులో జరిగిన అఖిలపక్ష సమావేశం ఒక సానుకూల పరిణామం. కర్నాటక రాజకీయ పక్షాలన్నీ ప్రధాని మోడీని కలిసి కావేరి నదీ జలాల పంపిణీకి సంబంధించి వాస్తవ పరిస్థితులను ఆయనకు వివరించాలని అఖిల పక్షం నిర్ణయించింది. ఈ విషయంలో సహకారం అందించడానికి బిజెపి అంగీకరించిందినదిలో నీరు తక్కువైన సంవత్సరాల్లో పంపిణీ విషయమై ఒక శాస్త్రీయమైన పద్ధతిని రూపొందించాలని కర్నాటక కోరుతున్నది. కావేరి నది కర్నాటకలోని తలకావేరిలో పుట్టి బంగాళాఖాతంలో కలుస్తున్నది. ఈలోగా తమిళనాడులోని ధర్మపురి జిల్లాలో ప్రవేశిస్తుంది. ఎక్కువ భాగం తమిళనాడులోనే ప్రవహిస్తుంది. ఆ పొడుగునా ఆ రాష్ట్రంలో పంటలకు ప్రధాన ఆధారమవుతున్నది. అందుచేత కర్నాటక తమిళనాడు మధ్య కావేరి వివాదం తరచూ నిప్పులు చెరుగుతూ వుంటుంది. దేశంలోని అంతర్రాష్ట్ర నదులన్నింటికీ అన్ని సీజన్లకు వర్తించేలా వివాద పరిష్కార పటాలను రూపొందించాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా నదుల్లో ప్రవాహం తగ్గినప్పుడు పరీవాహక రాష్ట్రాల మధ్య అనుసరించదగిన ఖచ్చితమైన పరిష్కారాన్ని నిర్దేశించాలని కోరుతున్నారు. ఇది తప్పనిసరిగా అనుసరించదగినది. అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాలపై పార్లమెంటు రెండు చట్టాలు చేసినప్పటికీ, ట్రిబ్యునళ్ళ ఏర్పాటుకు అవకాశాలున్నప్పటికీ పరీవాహక రాష్ట్రాల మధ్య పేచీలు నిరవధికంగా కొనసాగడం ఆందోళనకరం.

# 8 కిలోమీటర్ల ప్రయాణించిన 'ప్రజ్ఞాన్



బెంగళూరు, ఆగస్టు 26, (న్యూస్ పల్స్)చంద్రుడిపై రోవర్ 'ప్రజ్ఞాన్' గురించి ఇస్రో మరో అప్‌డేట్ ఇచ్చింది. అనుకున్న ప్రకారం రోవర్ ప్రయాణం కొనసాగిస్తోందని తెలిపింది. 26 కిలోల రోవర్ చంద్రుడి ఉపరితలంపై దాదాపు 8 మీటర్ల దూరాన్ని విజయవంతంగా ప్రయాణించిందని ఇస్రో తెలిపింది. రోవర్ పేలోడ్‌లు ఒఎబా, ంఖచీూ ఆన్ అయ్యాయని సోషల్ మీడియా ఎక్స్(ట్విటర్)లో పేర్కొంది. ప్రొపల్షన్ మాడ్యూల్, ల్యాండర్ మాడ్యూల్, రోవర్‌లోని అన్ని పేలోడ్‌లు మెరుగ్గానే పని చేస్తున్నట్లు తెలిపింది. చంద్రయాన్ గురించి ఎప్పటికప్పుడు ఇస్రో ట్విటర్‌లో పోస్ట్ చేస్తూ అప్‌డేట్లను ఇస్తోంది.ంఖచీూ అంటే ఆల్ఫా పార్టికల్ ఎక్స్-రే స్పెక్ట్రోమీటర్, ఒఎబా అంటే లేజర్ ప్రేరిత బ్రేక్‌డౌన్ స్పెక్ట్రోస్కోప్. ఈ పేలోడ్‌లు ల్యాండింగ్ సైట్‌కు సమీపంలోని ఎలిమెంటల్ కంపోజిషన్‌ను పొందేందుకు ఉపయోగపడతాయి. ల్యాండర్ 'విక్రమ్' నుంచి రోవర్ 'ప్రజ్ఞాన్' చంద్రుని ఉపరితలంపైకి దిగుతున్న వీడియోలను ఇస్రో విడుదల చేసింది. ల్యాండర్ ఇమేజర్ కెమెరా ద్వారా ఈ వీడియోలను చిత్రీకరించింది. మొదటి వీడియా రోవర్ ల్యాండర్ నుంచి ర్యాంప్ మీదుగా నెమ్మదిగా చంద్రుడిపైకి దిగడం చూజారడం మరియు చంద్రునిపైకి జారడం చూడవచ్చు. మరో వీడియోలో రోవర్ క్రిందికి దించేందుకు ల్యాండర్ ర్యాంప్ తెరవడం చూడొచ్చు. చంద్రుడి రహస్యాలు ఛేదించే పనిలో ఉంది చంద్రయాన్-3. జాబిల్లిపై ల్యాండ్ అయిన విక్రమ్ ల్యాండర్, అందులో నుంచి దిగి చంద్రుడి ఉపరితలంపై తిరుగుతున్న రోవర్ శాస్త్రవేత్తలకు కావాల్సిన సమాచారం చేరవేస్తున్నాయి. ఇప్పటికే చంద్రుడి ఉపరితలం ఫొటోలు, వీడియోలు కూడా పంపాయి. అయితే వాటి జీవితకాలం 14 రోజులు మాత్రమే. చంద్రుడిపై దిగిన ల్యాండర్ జాబిల్లిపై తిరుగుతున్న రోవర్ ఏ ప్రయోగాలు చేసినా ఏ ఫొటోలు, వీడియోలు తీసినా ఆ 14 రోజులే. ఏం చేసినా... అప్పుడే చేయాలి. 14 రోజులు దాటితే అంతా ప్రతికూలతే. చంద్రుడి ఉపరితలంపై ఒక రోజు అంటే భూమిపై సుమారుగా 28 రోజులతో సమానం. అంటే మన లెక్కప్రకారం 14 రోజులు చంద్రుడి ఉపరితలంపై పగలు, 14 రోజులు రాత్రి ఉంటుంది. ఈ లెక్కన ఆగస్టు 23న చంద్రుడిపై పగలు మొదలైంది. ల్యాండర్‌ను సురక్షితంగా దించాలంటే సూర్యరశ్మి అవసరం. అందుకే 23వ తేదీని సాఫ్ట్ ల్యాండ్ చేసేందుకు ఇస్రో ఎంచుకుంది. మన లెక్కన 14 రోజుల పాటు ల్యాండర్, రోవర్ చంద్రుడిపై పనిచేస్తాయి. అందుకే చంద్రుడిపై పగలు ఉండే 14 రోజులే వీటి జీవితకాలం అని ఇస్రో ప్రకటించింది. ఆ తర్వాత రాత్రి అవగానే ప్రతికూల పరిస్థితులు ఏర్పడి ల్యాండర్, రోవర్‌లోని వ్యవస్థలు పని చేయవు. ల్యాండర్ గాని, రోవర్ గాని పనిచేయడానికి.. సేకరించిన సమాచారాన్ని భూమికి పంపడానికి విద్యుత్ అవసరం. వాటికి కావాల్సిన విద్యుత్ సూర్యకాంతి నుంచి సేకరించుకుంటాయి. అందుకే చంద్రునిపై సూర్యోదయం అయ్యే సమయానికి ల్యాండర్‌ను ఇస్రో విజయవంతంగా ల్యాండ్ చేసింది. ల్యాండర్, రోవర్‌కు అమర్చిన సోలార్ ప్యానల్ సౌర శక్తిని స్వీకరించి విద్యుత్ శక్తిగా మార్చుకుంటాయి. ఆ శక్తి ద్వారా ల్యాండర్, రోవర్ పనిచేస్తాయి

# ప్రీ లాంచ్ ఆఫర్లు... రెరా నోటీసులు

హైదరాబాద్, ఆగస్టు 26, (న్యూస్ పల్స్) ఐదు రియల్ ఎస్టేట్ సంస్థలకు తెలంగాణ 'రెరా' నోటీసులు జారీ చేసింది. 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది.ఐదు రియల్ ఎస్టేట్ సంస్థలకు నోటీసులు జారీ చేసింది రెరా(రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ). ప్రీ లాంచింగ్ పేరుతో ప్లాట్ల అమ్మకాలు చేయడం, అనుమతి లేకుండా అదనపు నిర్మాణాలు చేపట్టడం సరికాదని తేల్చి చెప్పింది. రెరా రిజిస్ట్రేషన్ లేకుండా ప్లాట్ల విక్రయాలు చేస్తున్న రియల్ ఎస్టేట్ సంస్థలకు నోటీసులు జారీ చేసింది. ఆయా సంస్థలు 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.ఐదు -సువర్ణ భూమిర్స్నా్ఖ డెవలపర్స్ కంపెనీలు రెరా నోటీసులు అందుకున్న వాటిల్లో ఉన్నాయి. రెరా నిబంధనలు పాటించని రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులపై చర్యలు తప్పవని తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎన్. సత్యనారాయణ హెచ్చరిచారు. ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో మోసాలు జరుగుతున్న నేపథ్యంలో రెరాలో నమోదు చేసుకున్న రియల్ ప్రాజెక్టుల్లో మాత్రమే ఇళ్లను కొనుగోలు చేయాలని కొనుగోలుదారులకు సూచించారు.కేంద్రం స్థిరాస్థి నియంత్రణ ప్రాధికార సంస్థ చట్టాన్ని 2017లో తీసుకొచ్చింది. రియల్ ఎస్టేట్ మోసాలను అరికట్టి కొనుగోలుదారులకు రక్షణ కల్పించేందుకు కేంద్రం ఈ చట్టం తెచ్చింది. ఈ చట్టం ఆధారంగా రాష్ట్రాలు చట్టం చేసి కట్టుదిట్టంగా అమలు చేస్తున్నాయి. ఇది ఇంటి కొనుగోలుదారులకు భద్రత కల్పించడంతో పాటు రియల్ ఎస్టేట్ పెట్టుబడులను కూడా ప్రోత్సహిస్తుంది.500 చదరపు మీటర్లు, ఆపై విస్తీర్ణం గల స్థలంలో భవన నిర్మాణాలకు ఖీఇఖీం గుర్తింపు తప్పనిసరి. అంటే సదరు ప్రతి ప్రాజెక్టును రెరా పరిధిలో నమోదు చేసుకోవాలి.ప్రాజెక్టు మూలధన వివరాలు, భవన నిర్మాణ ప్రణాళిక, స్థల పత్రాలు, అనుభవం తదితర వివరాలు రెరా దరఖాస్తుతో పాటు సమర్పించాలి.నిర్మాణానికి సహకరించే నిపుణుల వివరాలను కూడా దరఖాస్తుతో పాటు జత పరచాలి.ఫ్లాటు బుకింగ్ కోసం ఫ్లాటు విలువలో పది శాతం కంటే ఎక్కువగా వసూలు చేయరాదు.ప్రతి మూడు నెలలకోసారి నిర్మాణ ఖర్చులను రెరా సంస్థకు తెలియపరచాలి. కొనుగోలుదారుల నుంచి వసూలు చేసిన సొమ్మును ప్రత్యేక ఖాతాలో జమచేసి దాని నుంచి నిర్మాణ అవసరాలకు మాత్రమే వినియోగించాలి. ఒక ప్రాజెక్టు కోసం తీసుకున్న సొమ్మును ఇంకో ప్రాజెక్టు కోసం వినియోగించడం సాధ్యపడదు.పత్రంలో ఫ్లాటు డెలివరీ తేదీ, వసతులు, సేవలు ప్రస్తావించాలి. దానికి అనుగుణంగానే బిల్డర్ సేవలు అందించాలి.ప్లాన్‌లో ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నా వినియోగదారుడికి ముందస్తుగా లియపరచాలి.500 విస్తీర్ణం గల స్థలంలో చేపట్టే భవనాలకు రెరా నుంచి మినహాయింపు ఉంటుంది. కేవలం 8 ఫ్లాట్లు మాత్రమే ఉండే భవనాలకు రెరా వర్తించదు.

## ప్రత్యర్థులను బేరీజు వేసుకుంటున్న గులాబీ

హైదరాబాద్, ఆగస్టు 26, (న్యూస్ పల్స్)తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ రెడీ అవుతున్నాయి. ఏ ఏ నియోజకవర్గాల్లో ఎవరు పోటీ చేస్తారో బీఆర్ఎస్ పార్టీ ప్రకటించేసింది. టికెట్ దక్కని నేతలను దారిలోకి తెచ్చుకునేందుకు బుజ్జగించేందుకు ప్రయత్నిస్తోంది. పార్టీ సీనియర్ నేతలను రంగంలోకి దించింది. టికెట్ దక్కని నేతలకు నామినేటేడ్ పోస్టుల్లో పెద్దపీట వేస్తామని హామీలు ఇస్తోంది. పార్టీ గెలుపు కోసం పని చేయాలని సూచిస్తోంది. కొందరు నేతలు బుజ్జగింపులతో మెత్తబడినా మరికొందరు అలకవీడటం లేదు. టికెట్ దక్కిన బీఆర్ఎస్ నేతలు కొత్త లెక్కలు వేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ నుంచి ఎవరు బరిలోకి దిగుతారని ఆరా తీస్తున్నారు. వారి సామాజిక వర్గాలు ఏంటి ?ఎన్ని కోట్లు ఖర్చు చేయగలరు ? బలహీనతలు, బలాలను తెలుసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీల నుంచి టికెట్ ఆశిస్తున్న వారి వివరాలు తెప్పించుకుంటున్నారు. సన్నిహితులు, పార్టీ నేతల ద్వారా ప్రత్యర్థుల బ్యాక్ గ్రౌండ్ కనుక్కుంటున్నారు. వారి సామాజిక వర్గానికి ఎన్ని ఓట్లు ఉన్నాయి. ఏ ఏ గ్రామాల్లో కాంగ్రెస్, బీజేపీలు బలంగా ఉన్నాయి ? అన్న అంశాలపై దృష్టి సారించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తమ పార్టీ తరపున పోటీ చేసే వారిని ప్రకటించకపోయినా బీఆర్ఎస్ మాత్రం ప్రతి అంశంలోనూ జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. కీడెంచి మేలు ఎంచాలన్న టార్గెట్ తో పని చేస్తున్నారు. గులాబీ బాస్ ఎన్నో ఆశలతో టికెట్ కేటాయించారని గెలిచి తీరాలన్న వ్యూహాలతో నేతలు ప్రచారం షురూ చేసేశారు. కాంగ్రెస్ క్యాండేట్ ను ఎలా ఇరుకున పెట్టాలి. బీజేపీని ఎలా దారిలోకి తెచ్చుకోవాలన్న అంశాలతో ఎజెండాను రెడీ చేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రచారంలోకి రాకముందే ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు కసరత్తు మొదలు పెట్టేశారు. గ్రామాల వారీగా పార్టీ నేతలను పిలిపించుకొని ప్రత్యర్థి ఓట్ల శాతాన్ని తెలుసుకుంటున్నారు. ఫలానా అభ్యర్థికి టికెట్ ఇస్తే ఏం చేయాలి. గత ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ కు వచ్చిన ఓట్లు ఎన్ని వంటి వివరాలను బీఆర్ఎస్ క్యాండేట్లు సేకరిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఫిక్సయిన తర్వాత దూకుడుగా వ్యవహరించాలని బీఆర్ఎస్ నేతలు అస్త్రశస్త్రాలను సిద్దం చేసుకుంటున్నారు. ఓటర్లకు ఇప్పటి నుంచే తాయిలాలు ప్రకటించేస్తున్నారు. కుల సంఘాలు,ఉద్యోగ సంఘాలతో అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు.

# పాలేరు నుంచే పోటీ...



ఖమ్మం, ఆగస్టు 26, (న్యూస్ పల్స్) మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తుమ్మల నాగేశ్వరరావు తన రాజకీయ భవిష్యత్తుపై కార్యాచరణను ప్రకటించారు. భారీ వాహన శ్రేణి నడుమ అభిమానులు, కార్యకర్తలతో ర్యాలీగా ఆయన ఖమ్మం చేరుకున్న సంగతి తెలిసిందే. ఖమ్మం జిల్లా సరిహద్దు నాయకన్ గూడెం వద్దమాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి అభిమానులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి సుమారు వెయ్యి కార్లు, 2 వేల బైక్‌లతో ఖమ్మం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఖమ్మంలో తుమ్మల నాగేశ్వరరావు కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. వచ్చే తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేయాలని తాను నిర్ణయించుకున్నట్లుగా తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం తన జీవితం మొత్తం అంకితం చేశానని అన్నారు. ఈ ఎన్నికలు తనకు పెద్దగా అవసరం లేదని.. తన రాజకీయం పదవి కోసం కాదని అన్నారు. తన జిల్లా ప్రజల కోసమే అని అన్నారు. ఖమ్మం జిల్లా వాసుల రాజకీయ రుణం తీర్చుకోలేనిదని అన్నారు. తాను ఏనాడూ ఎవరి ముందు తలవంచబోనని, అలాంటి పరిస్థితి వస్తే తన తల నరుక్కుంటానని అన్నారు.గోదావరి జలాలతో ప్రజల పాదాలు కడిగేందుకు ఎమ్మెల్యేగా గెలుస్తానని అన్నారు. కొంత మంది పరాన్నభుక్కులు కొన్ని ఎత్తులు వేయొచ్చని అన్నారు. “గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే జిల్లాతో రాజకీయ అనుబంధాన్ని తెంచుకోవాలనుకున్నా. ఒక నేను రాజకీయాలలో ఉండబోనని సీఎం కేసీఆర్ కు కూడా చెప్పాను. కానీ, మీ ఆందోళన, అభిమానం చూశాక మనసు మార్చుకున్నాను. నాగలి దున్నుకునే నన్ను ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా చేశారు. గత మూడు ప్రభుత్వాలలో నాకు అవకాశం ఇచ్చారు. నాకు కష్టం వచ్చినప్పుడు నన్ను కాపాడారు. అందుకే మీ కోసమే ఎన్నికల్లో నిలబడుతున్నా. నన్ను బీఆర్ఎస్ అధిష్ఠానం తప్పించిందని కొందరు శునకానందం పొందుతున్నారు. నేను ఎవరినీ నిందించను. నా శిరస్సు నరుక్కుంటా తప్ప.. నా కోసం ఎవరూ తలవంచొద్దు. నేను ఎక్కడా తలవంచేది లేదు. నన్ను మీ గుండెల్లో పెట్టుకుని ఆదరిస్తారనే మీ ముందుకు వస్తున్నా” అని తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు.అయితే తన స్పందనలో ఎక్కడా బీఆర్ఎస్ పైన గానీ, కేసీఆర్‌పైగానీ తుమ్మల అసంతృప్తి వ్యక్తం చేయలేదు. పార్టీ మారతారనే అంశంపై ఊహాగానాలు ఉన్నందున దానిపై కూడా ఏమీ మాట్లాడలేదు. కనీసం ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే అంశంపై కూడా స్పష్టత ఇవ్వలేదు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ 115 స్థానాలు ప్రకటించగా అందులో తుమ్మల నాగేశ్వరరావు పేరు లేని సంగతి తెలిసిందే. దీంతో తుమ్మల నాగేశ్వరరావు అనుచరులు భగ్గుమన్నారు. పార్టీ మారాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా పాలేరు నుంచి తుమ్మలను పోటీ చేయించాలని ఆయన అనుచరులు పట్టుదలతో ఉన్నారు.అయితే, తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ ఓ మీడియా తన తండ్రి పాలేరు నుంచే పోటీ చేస్తారని చెప్పారు.

## బీజేపికిపార్టీ సీనియర్ నేత మామిడి భీంరెడ్డి రాజీనామా

హైదరాబాద్ ఆగస్టు 26 రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలోని పెంజర్ల గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు మామిడి భీంరెడ్డి బిజెపి పార్టీకి రాజీనామా చేశారు. మామిడి భీంరెడ్డి పార్టీకి విధేయుడుగా గత 40 ఏళ్ళుగా సేవలు అందిస్తూ వస్తున్నారు. భారతీయ జనతా పార్టీ అంటే ఆయనకు ఎనలేని అభిమానం. కొత్తూరు మండల జడ్పిటిసిగా భారతీయ జనతా పార్టీ నుండి ఆయన రెండు పర్యాయాలు పోటీ చేసి ఓడిపోయారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గత 40 ఏళ్లలో ఆయన అనేక కార్యక్రమాలను నిర్వహించారు. పార్టీ పటిష్టత కోసం పార్టీ అభివృద్ధి కోసం ఆయన ఒకప్పుడు కంకణ బద్ధులై ఉండేవారు. రాష్ట్రస్థాయి పరిచయాల నుండి జాతీయస్థాయిలో కూడా ఆయనకు అనేక గుర్తింపు ఉండేది.

## జై విజ్ఞాన్... జై అనుసంధాన్ అంటూ మోడీ స్లోగన్స్

**ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించిన ప్రధాని**

బెంగళూరు, ఆగస్టు 26, )చంద్రయాన్-3 విజయం ఊపు ఇంకా తగ్గలేదు. ఏదో చోట ఆ బజ్ కనిపిస్తోనే ఉంది. ఇంతటి గొప్ప విజయం సాధించిన టైంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశాల్లో ఉన్నారు. బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు దక్షిణాఫ్రికా వెళ్లారు. అక్కడి నుంచే ఈ విజయాన్ని ఆస్వాధించారు. వర్చువల్‌గా ఇస్రో సంబరాల్లో పాల్గొన్నారు.ప్రపంచమే ఆశ్చర్యపోయే విజయాన్ని సొంత చేసుకున్న ఇస్రో శాస్త్రవేత్తలను నేరుగా అభినందించాలని ప్రధాని నిర్ణయించుకున్నారు. దక్షిణాఫ్రికా, గ్రీస్ పర్యటన తర్వాత తన షెడ్యూల్‌ను పూర్తి గా మార్చేశారు. నేరుగా ఢిల్లీ రాకుండా బెంగళూరులో ల్యాండ్ అయ్యారు. గ్రీస్ పర్యటన ముగించుకొని బెంగళూరు వచ్చిన ప్రధానమంత్రి మోదీకి ఘనస్వాగతం లభించింది. అక్కడ ఎయిర్‌పోర్టుల దిగిన వెంటనే స్వాగతం పలికేందుకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జై విజ్ఞాన్... జై అనుసంధాన్ అంటూ స్లోగన్స్ ఇచ్చారు. ఇది శాస్త్రవేత్తలకు మరింత బూస్టు అవుతుందన్నారు. బెంగళూరు వచ్చిన ప్రధానమంత్రిని ఆహ్వానించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సీఎంగానీ, డిప్యూటీ సీఎంగానీ ఎవరూ రాలేదు. దీనిపై మోదీ మాట్లాడుతూ... శాస్త్రవేత్తలతో సమావేశమై వెళ్లిపోతాను కాబట్టి నేనే ముఖ్యమంత్రికి, గవర్నర్‌కు రావద్దని చెప్పాను. ప్రధానమంత్రిని ఆహ్వానించడానికి ఎందుకు వెళ్లలేదని ప్రభుత్వ వర్గాలను అడిగితే... ప్రధాని వస్తున్నట్టు తమకు ఎలాంటి ఆహ్వానం అందలేదని చెప్పుకొచ్చారు.

# ధర పలకని బంతిపూలు

## కాలువలో పోసిన రైతులు

రాజమండ్రి ,కర్నూలు నుంచి పువ్వులు తెచ్చి కడియపు లంక కాలువలో పారబో స్తున్నారు. నిలకడ లేని పూల ధరలతో రైతులు లబోదిబోమంటున్నారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా పూల ధరలకు రెక్కలు వచ్చిన నం గతి తెలిసిందే.అయితే మార్కెట్లో పూలను కొనేవారు లేక కాలవలోను,చెత్తకుప్ప ల్లోనూ పారబోసిన తీరు అందర్నీ ఆశ్చ ర్యపరుస్తుంది. అలాగని ఈ పువ్వులు పక్క ఊరు నుంచి లేదా పక్క మండ లం నుంచి తీసు కొచ్చినవి కాదు. ఎక్కడో కర్నూలు,చిత్తూరు తదితర జిల్లాల నుంచి తూర్పుగోదావరి జిల్లా కడియపులంక అంతరాష్ట్ర పూల మార్కెట్ కు తీసుకువచ్చి బేరాలు లేక పారబోయాల్సిన దయనీయ పరిస్థితి ఎదురైంది. కొనుగోలుదారులు అధికం గా ఉండడం వల్ల బుధ,గురువారాల్లో కేజీ 40 నుంచి 70 రూపాయలు పలక డంతో ఈ బంతి పూలను టన్నుల కొలది కడియపు లంక మార్కెట్ కు తీసుకొచ్చారు.సుదూర ప్రాంతాల నుండి తీసు కొచ్చిన ఈ బంతి పువ్వుల ధరలు తగ్గు ముఖం పట్టాయి. సాయంత్రం అయ్యేసరికి కొనేవారే లేకపోయారు. దీంతో ఆ పువ్వులకు మచ్చలు వచ్చి పాడైపోవడంతో ఇలా కాలువలో పారబోయవలసి వచ్చిందని రైతులు వాపోతున్నారు. కర్నూలు జిల్లా నుంచి బంతిపూలను వ్యాన్లో కడియపులంక తీసు కొచ్చామని తీరా ఇక్కడ కొనే వారు లేకపోవడంతో కాలువలో పారి పోసినట్లు నాగేశ్వర రెడ్డి అనే రైతు వాపోయారు.

### ఓట్లు తొలగించాలని మంత్రి నాగార్జున చెప్పడమేంటి?: నక్కా ఆనందబాబు

గుంటూరు: రాష్ట్రంలో వైకాపా నేతల కారణంగా ఓటర్లు తమ ఓటు ఉందో లేదోనని ప్రతిరోజూ తనిఖీ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని మాజీ మంత్రి, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు అన్నారు.వేమూరు నియోజకవర్గంలో ఓటర్ల జాబితా అవకతవకలపై ఆయన గుంటూరు జిల్లా పరిషత్ సీఈవోను కలిసి మాట్లాడారు. తెదేపా సానుభూతి పరుల ఓట్లు తొలగించాలన్న మంత్రి నాగార్జున వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. ఓట్లు తొలగించాలని మంత్రి చెప్పడ మేంటని ప్రశ్నించారు.''ఓటర్ల జాబితా రివిజన్ ప్రక్రియలో అధికార పార్టీ జోక్యం పెరిగింది. ఇతర పార్టీల వారి ఓట్లు తొలగించాలని వైకాపా నేతలు చెబుతున్నారు. ప్రతి మండలంలో నాలుగైదు వేల ఓట్లు తొలగించాలని మంత్రి నాగార్జున చెప్పారు. ప్రభుత్వ కార్యాలయంలో సమావేశం పెట్టినందున చర్యలు తీసుకోవాలి'' అని జిల్లా పరిషత్ సీఈవోను కోరినట్లు నక్కా ఆనంద్‌బాబు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఈ ఘటనపై మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. వైకాపా ఎంపీలు కేంద్ర ఎన్నికల కమిషనర్‌ను కలవటంపై స్పందిస్తూ.. దొంగే దొంగ అన్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు.



# అప్పట్లో వైసీపీ? ఇప్పుడు టీడీపీ

విజయవాడ, ఆగస్టు 26, ఏపీ రాజకీయాల్లో సరిగ్గా ఐదేళ్ల కిందటి సీన్ మళ్లీ రిపీట్ అవుతోంది. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయంటూ ప్రధాన ప్రతిపక్షం టీడీపీ కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించనుంది. మరోవైపు టీడీపీనే అక్రమాలకు పాల్పడిందని ఫిర్యాదు చేసేందుకు వైసీపీ రెడీ అవుతోంది.ఏపీ రాజకీయాలకు ఢిల్లీ వేదిక కాబోతుంది. గత కొద్ది రోజులుగా ఏపీ రాజకీయాల్లో వేడుకల్లో వేడి పుట్టిస్తోన్న ఓట్ల తొలగింపు వ్యవహారంపై పోటాపోటీగా ఫిర్యాదులు చేసేందుకు టీడీపీ, వైసీపీలు రెడీ అవుతున్నాయి. వాలంటీర్ల సాయంతో టీడీపీ అనుకూల ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపిస్తూ గత కొద్ది నెలలుగా టీడీపీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో పలుమార్లు ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించింది. అనంతపురం జిల్లా ఉరవకొండలో 2021-22లో వేల సంఖ్యలో ఓట్లను తొలగించారని ఆరోపిస్తూ పిఏసి ఛైర్మన్ పయ్యావుల కేశవ్ కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించారు. ఈసీ విచారణలో ఓట్ల తొలగింపు నిజమేనని తేలడంతో ఇద్దరు జడ్పీ సీఈఓలను ప్రభుత్వం సస్పెండ్ చేసింది.మరోవైపు ఎన్నికల సంఘం ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన ఓట్ల జాబితాలను పరిశీలించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లను చేపట్టాలని ఈసీ నిర్ణయించింది. 2023 జనవరి నుంచి తొలగించిన ప్రతి ఓటును పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించింది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టింది. అన్ని జిల్లాల్లో ర్యాండమ్‌గా ఓట్ల తనిఖీలు చేస్తోంది.2018లో వైసీపీ సైతం ఇదే పద్ధతిలో ఆందోళన వ్యక్తం చేసింది. ఎంపీ విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల సంఘానికి పదేపదే ఫిర్యాదులు చేసింది. ఓటర్ల జాబితాలో నాడు అధికారంలో ఉన్న టీడీపీ అక్రమాలకు పాల్పడిందని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేయడంతో ఈసీ చర్యలు తీసుకుంది. సేవామిత్ర, బ్లూ ఫ్రాగ్ వంటి యాప్‌ల సాయంతో టీడీపీ నేతలు వైసీపీ అనుకూల ఓట్లను తొలగించిందని ఆరోపించారు.వైసీపీ చేసిన ఆందోళనలు ఫిర్యాదుల నేపథ్యంలో 2019 సార్వత్రిక ఎన్నికలకు కొద్ది నెలల ముందు ఎన్నికల సంఘం కీలక చర్యలు చేపట్టింది. 2018 చివర్లో ఎన్నికల సంఘం తరపున ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన ఎన్నికల అధికారిగా విధుల్లో ఉన్న ఆర్పీ సిసోడియాను విధుల నుంచి తప్పించింది. ఆయన స్థానంలో ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయిలో ఉన్న గోపాల కృష్ణ ద్వివేదిని ఎన్నికల ప్రధాన అధికారిగా నియమించింది. ఆ తర్వాత కొద్ది నెలలకు ఐఏఎస్ అధికారులు సుజాతరావు, వివేక్ యాదవ్, మార్కండేయులను అదనపు కమిషనర్లుగా నియమించింది.ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవహారంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టడంతో అప్పట్లో అధికారంలో ఉన్న టీడీపీ ఉక్కిరిబిక్కిరైంది. 2019 జనవరి నుంచి సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతకు ఈసీ రెడీ కావడంతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈసీ పరిదిలోకి వెళ్లిపోయింది. కేంద్రం నుంచి నిరంతర పర్యవేక్షణ కొనసాగడంతో టీడీపీ ప్రభుత్వం గుక్కతిప్పుకోలేక పోయింది.ఎన్నికల కోడ్ వచ్చాక టీడీపీ ప్రభుత్వాన్ని ఎన్నికల సంఘం పూర్తిగా పక్కన పెట్టేసింది. అప్పట్లో ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పాలనా యంత్రాంగం మొత్తం ఈసీ చెప్పుచేతల్లోనే ఉండాలని ఆదేశించింది. ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడడానికి కొద్ది రోజుల ముందు సచివాలయంలో ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించడానికి కూడా ఈసీ అనుమతించలేదు. దీనిపై పెద్ద ఎత్తున రగడ జరిగింది.ప్రభుత్వ అధినేతగా తనను పనిచేయనివ్వాలని చంద్రబాబు పోరాడాల్సి వచ్చింది. దానిని ఈసీ నిబంధనలు ఒప్పుకోవని తేల్చి చెప్పింది. చివరకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి తీసుకుని సచివాలయంలోకి చంద్రబాబును సీఈఓ ద్వివేది అనుమతించారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబుకు అదే చివరి సమావేశం అయ్యింది.అప్పట్లో ఎన్నికల సంఘం తరపున ఏపీలో విధులు నిర్వహించిన ద్వివేది తర్వాత కాలంలో పంచాయితీ రాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి అయ్యారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను ఆయన హయంలోనే ఏర్పాటు చేశారు. పంచాయితీ రాజ్ శాఖతో పాటు గనుల శాఖకు మూడున్నరేళ్ల పాటు ప్రిన్సిపల్ సెక్రటరీగా వ్యవహరించారు. మరో అధికారి వివేక్ యాదవ్‌కు కొన్నాళ్లు గుంటూరు కలెక్టర్‌గా పనిచేశాక సిఆర్‌డిఏతో పాటు బేవరేజీస్ కార్పొరేషన్ బాధ్యతలు అప్పగించారు.
2019లో అధికారం కోల్పోయిన టీడీపీకి 2024లో తన వంతు వచ్చింది. ఓటర్ల జాబితాలో వైసీపీ అక్రమాలకు పాల్పడిందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. ఎన్నికలు జరిగే నాటికి ప్రభుత్వం ఈసీ చెప్పు చేతల్లోకి వెళిపోతోంది. మరోవైపు ఎన్నికల సంఘం కఠినంగా లేకపోతే తాము నష్టపోతామని టీడీపీ భావిస్తోంది. ప్రస్తుతం ఏపీలో తమ ఫిర్యాదులపై ఈసీ సరిగా స్పందించడం లేదని ఆ పార్టీ భావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో టీడీపీ ఓట్లను తొలగించడంపై ఈసీని ఆశ్రయించాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ నెల 28న ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు.చంద్రబాబు ఫిర్యాదు తర్వాత ఏపీలో 2018 నాటి పరిస్థితులు రిపీట్ అవుతాయా లేదా అనే ఉత్కంఠ అందరిలో నెలకొంది. టీడీపీ చేసిన ఫిర్యాదులపై సరైన చర్యలు తీసుకోలేదని కేంద్ర ఎన్నికల సంఘం భావిస్తే మళ్లీ ఎన్నికల విధుల్లో ఉన్న కీలక అధికారులపై చర్యలు తీసుకోవచ్చు. ప్రస్తుతం సీఈఓగా ఉన్న ముఖేష్ కుమార్ కొద్ది నెలల క్రితం బాధ్యతలు చేపట్టారు. టీడీపీ డిమాండ్ ఏమిటనే దానిలో స్పష్టత రావాల్సి ఉంది.మరోవైపు టీడీపీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో వైసీపీ కూడా అలర్ట్ అయ్యింది. టీడీపీకి ఈసీ అపాయింట్‌మెంట్ ఇచ్చిన రోజే వైసీపీకి కూడా అపాయింట్‌మెంట్ లభించింది. ఓటర్ల జాబితాలో అక్రమాలకు టీడీపీనే కారణమని ఆరోపిస్తూ ఆ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనుంది.
అప్పట్లో ఓటర్ల జాబితాలో లోపాలు ఇలా?.
2014 సార్వత్రిక ఎన్నికల నాటికి ఏపీలో ఓటర్ల సంఖ?య 3,67,60,880
2018 సెప్టెంబర్ 1 నాటికి ఏపీలో ఓటర్ల సంఖ్య 3,51,95,260
2014 నుంచి 2018 మధ్య వేర్వేరు సర్వేలలో 15,65,620 ఓట్ల తొలగింపు
2019 జనవరి 11న దేశవ్యాప్త తుది ఓటర్ల జాబితా ప్రకటించే నాటికి ఏపీలో ఓటర్ల సంఖ్య 3,69, 33,091
జనవరి 11 తర్వాత 24,12,626 ఓట్లు కొత్తగా జాబితాలో చేర్పు....
2014తో పోలిస్తే 2019లో రాష్ట్రంలో పెరిగిన ఓట్లు 25,50,457
2014-18 మధ్య ఓటర్ల జాబితా నుంచి తొలగించినవి 15,65,620+
2014-2018 మధ్య కొత్తగా చేరిన ఓట్లు 25,85,037
2018సెప్టెంబర్1 తర్వాత కొత్తగా చేరిన ఓట్లు... 41,50,457
2014-18 మధ్య కాలంలో ఓ పార్టీ అనుకూల ఓట్లను పెద్ద ఎత్తున తొలగించారని ఈసీ ప్రాథమికంగా అభిప్రాయపడింది. చివరి నిమిషంలో మేలుకొన్న మరో పార్టీ ఇబ్బడి ముబ్బడిగా దరఖాస్తులు సమర్పించి జనాన్ని కంగారు పెట్టించింది. దీంతో జనం జాబితాలను పరిశీలించుకుని లేకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకున్నారు.అదే సమయంలో ఈసీ ప్రత్యేక డ్రైవ్‌తో చాలా నియోజక వర్గాల్లో కొత్తగా పెరిగిన ఓటర్ల సంఖ్య చాలా నియోజక వర్గాల్లో అభ్యర్థుల జాతకాలు మార్చేసింది. ఒకే మనిషికి వేర్వేరు చోట ఓటు ఉండటం వల్లే పెద్దగా సమస్య రాదని ఈసీ భావించింది. ఒక మనిషి ఒక చోట మాత్రమే ఓటు వేయగలడు కాబట్టి సమస్య తలెత్తదని అప్పట్లో ఎన్నికల సంఘం భావించింది.దీనికి తోడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒకే రోజు ఎన్నికలు జరుగుతాయి కాబట్టి పెద్దగా సమస్య రాదని అలాంటి వారు కూడా లక్షన్నరకు మించరని ఈసీ 2019లో వివరణ ఇచ్చింది.

# వలంటీర్లు వర్సెస్ కుటుంబ సారథులు

నెల్లూరు, ఆగస్టు26, ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైఎస్సార్సీపీ నియమించిన వలంటీర్ల పై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. వలంటీర్ల ద్వారా ప్రజల డేటాను దొంగిలిస్తున్నారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ కూడా వలంటీర్లపై అనేక ఆరోపణలు గుప్పిస్తుంది.ఇక భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు పురంధేశ్వరి సైతం ఓట్ల తొలగింపునకు వలంటీర్లను ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు.వచ్చే ఎన్నికల్లో వలంటీర్ల ను వాడుకుని ప్రభుత్వం ప్రయోజనం పొందాలని చూస్తోందని ప్రతిపక్ష పార్టీల ప్రధాన విమర్శ. అయితే కేవలం సంక్షేమ పథకాల అమలుకు మాత్రమే వలంటీర్ వ్యవస్థను వినియోగిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతుంది.పెన్షన్ల పంపిణీ మొదలు అన్ని పథకాలు వలంటీర్ల వల్లనే సక్రమంగా అందిస్తున్నామనేది ప్రభుత్వ వాదన.. ప్రతి 50 ఇళ్లకు ఒక వలంటీర్ నియామకం ద్వారా ఇంటింటికీ ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించగలుగుతుంది.దీనికి అడ్డుకట్ట వేయాలని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నా సాధ్య పడటం లేదు. దీంతో అధికార వైఎస్సార్సీపీ కి చెక్ పెట్టేందుకు వలంటీర్ల తరహాలో కుటుంబ సారథులను నియమిస్తుంది తెలుగుదేశం పార్టీ.. వీరి ద్వారా ఇంటింటికీ పార్టీని తీసుకెళ్లే ప్రణాళికలు రూపొందిస్తోంది.గతంలో అధికారం లో ఉన్న సమయంలో జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసిన టీడీపీ?ఈసారి కుటుంబ సారధులను నియమిస్తుంది.వచ్చే ఎన్నికలకు వెళ్లేందుకు తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయుధంగా మలచుకుంటుంది వైఎస్సార్సీపీ.. ప్రతి గడపకూ పథకలు తీసుకెళ్లడం లో వలంటీర్ల ది కీలక పాత్ర.ప్రతి 50 ఇళ్లకు ఒక వలంటీర్ ఉండటంతో ప్రభుత్వానికి కూడా పథకాల అమలు ఈజీ అయింది.మొత్తం రెండున్నర లక్షల మంది వలంటీర్ల ను వైసీపీ ప్రభుత్వం నియమించుకుంటున్నది అందుకే తెలుగుదేశం పార్టీ కూడా ఇదే తరహాలో ముందుకెళ్తుంది.నియజకవర్గాలు, మండలలాలు, గ్రామాలు, పట్టణాల్లో పార్టీలో ఆక్టివ్ గా ఉండే కార్యకర్తల ను కుటుంబ సారథులు గా నియమిస్తుంది. గతంలోనే పార్టీ అధినేత చంద్రబాబు ఈ నియామకాలు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. తాజాగా పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మరోసారి సర్క్యులర్ ఇచ్చారు.సెప్టెంబర్ రెండో తేదీ నాటికి నియామకాలు పూర్తి చేయాలని సూచించారు..వలంటీర్ల మాదిరిగా తమకూ ఒక ప్రైవేట్ వ్యవస్థ ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది తెలుగుదేశం పార్టీ.తెలుగుదేశం కుటుంబ సారథులు నియామకం బాధ్యతలను అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జిలకి అప్పగించారు.ఇప్పటికే నియామక ప్రక్రియ అన్ని నియోజకవర్గాల్లో కొనసాగుతుంది పార్టీలో చురుకుగా ఉండే కార్యకర్తలను కుటుంబ సారథులు గా నియమిస్తారు.సుమారు 6 లక్షల మంది నియామకం చేయాల్సి ఉంటుంది. అయితే కనీస వేతనం లేకుండా నియమించాలంటే అనుకున్న స్థాయిలో పని చేస్తారా అనే అనుమానం కూడా పార్టీలో నెలకొంది.కుటుంబ సారథులు ప్రతి ఇంటికి వెళ్లడం,వారి సమస్యలు తెలుసుకోవడం, వాటిని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్ళాల్సి ఉంటుంది.తెలుగుదేశం పార్టీ లక్ష్యాలు, అధికారంలోకి వస్తే ఏం చేస్తారు వంటి అన్ని అంశాలు ప్రతి ఇంటికి తీసుకెళ్లే బాధ్యత అప్పగిస్తారు.దీనిద్వారా ఆయా కుటుంబాల్లో పార్టీ మీద ఉన్న అభిప్రాయం తెలుసుకోవడం,వారి నుంచి సలహాలు తీసుకోవడం కూడా చేస్తారు. ఇలా ప్రజల సమస్యలు, అభిప్రాయాలు తీసుకుని దానికి తగ్గట్టుగా పార్టీ ముందుకెళ్లేలా కార్యాచరణ రూపొందిస్తారు.కుటుంబ సారథుల ఎంపికను సెప్టెంబర్ 2 నాటికి పూర్తి చేసి వీలైనంత త్వరగా ప్రజల్లోకి వెళ్లేలా టీడీపీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.మొత్తానికి వలంటీర్ల తో పాటు ఇకపై కుటుంబ సారథులు కూడా గడప గడప కూ రానున్నారు.అయితే టీడీపీ ప్లాన్ ఎంతమేరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

# వైసీపీలో కొత్త జిల్లాల అధ్యక్షులు

విజయవాడ, ఆగస్టు 26,ఏపీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలకు సమాయత్తమవుతున్నారా..? పార్టీని మరింత పటిష్టం చేయాలని అనుకుంటూ ఉన్నారా..? ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే నిజమేనని అనిపిస్తూ ఉంది. ఎందుకంటే వైసీపీలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా జిల్లాలకు కొత్త అధ్యక్షులను సీఎం జగన్ నియమించారు. కొన్ని జిల్లాల్లో పాత వారినే కొనసాగించగా కొన్ని జిల్లాల్లో కొత్తవారికి అవకాశం ఇచ్చారు.
తిరుపతి: నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి
విజయనగరం: మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), జడ్పీ ఛైర్మన్ వెస్ట్ గోదావరి: చెరుకువాడ శ్రీరంగనాథరాజు (ఎమ్మెల్యే) వైఎస్సార్: కె. సురేశ్ బాబు (మేయర్) అల్లూరి సీతారామరాజు: కొట్టగుల్లి భాగ్యలక్ష్మి (ఎమ్మెల్యే) అనకాపల్లి: బొడ్డేట ప్రసాద్ అనంతపురం: పైలా నరసింహయ్య అన్నమయ్య: గడికోట శ్రీకాంత్ రెడ్డి (ఎమ్మెల్యే) బాపట్ల: మోపిదేవి వెంకటరమణ (ఎంపీ) చిత్తూరు: భరత్ (ఎమ్మెల్సీ) కోనసీమ: పొన్నాడ వెంకట సతీష్ కుమార్ (ఎమ్మెల్యే) ఈస్ట్ గోదావరి: జక్కంపూడి రాజా (ఎమ్మెల్యే) ఏలూరు: ఆళ్ల నాని (ఎమ్మెల్యే) గుంటూరు: డొక్కా మాణిక్య వరప్రసాద్ కాకినాడ: కురసాల కన్నబాబు (ఎమ్మెల్యే) కృష్ణా: పేర్ని నాని (ఎమ్మెల్యే) కర్నూలు: వై బాలనాగిరెడ్డి (ఎమ్మెల్యే) నంద్యాల: కాటసాని రాంభూపాల్ రెడ్డి (ఎమ్మెల్యే) ఎన్టీఆర్ జిల్లా: వెల్లంపల్లి శ్రీనివాస్ (ఎమ్మెల్యే) పల్నాడు జిల్లా: పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (ఎమ్మెల్యే) పార్వతీపురం మన్యం: శత్రుచర్ల పరీక్షిత్ రాజు ప్రకాశం: జంకె వెంకటరెడ్డి నెల్లూరు: వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి (ఎంపీ) సత్యసాయి: ఎం శంకరనారాయణ (ఎమ్మెల్యే) శ్రీకాకుళం: ధర్మాన కృష్ణదాస్ (ఎమ్మెల్యే)

# త్వరలో జనసేన ప్రజాకోర్టు

కాకినాడ, ఆగస్టు 26, జనసేన పార్టీ ఆవిర్భవించి దశాబ్ద కాలమవుతున్నా ఇప్పటికీ క్షేత్ర స్థాయికి పార్టీ నిర్మాణం విస్తరించలేదు. పవన్ అభిమానులే జెండాలు పట్టుకొని కనిపిస్తున్నారు. పార్టీ కార్యకర్తలకు ఓ దిశా నిర్దేశమంటూ లేదు. పార్టీకంటూ ఓ కార్యక్రమమే లేదు. కాస్త ఉత్సాహంగా ఉన్న కార్యకర్తలు, నాయకులు స్థానిక ప్రజా సమస్యలపై స్పందిస్తున్నారు. వేళ్ల మీద లెక్క పెట్టగలిగినంతమంది టీవీ చానళ్ల చర్చల్లో పాల్గొంటున్నారు. అంతకుమించి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై స్పందన లేదు. వైసీపీ నేతలు దోచుకుంటున్నారు.. దోపిడీని ఆపాలనేదే నినాదం. సీఎంగా ఒక్క అవకాశమివ్వాలని అడుగుతున్నారు. జనం సమస్యలకు పరిష్కారం చూపకుండా ఓట్లు ఎలా వేస్తారు ? పోనీ అధికారంలోకి వస్తే ఏం చేస్తారనేది కూడా చెప్పకుండా ఎలా మద్దతిస్తారంటూ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.చాలా ఏళ్లపాటు సినిమాలకే పరిమితమైన పవన్ కల్యాణ్?తొలుత అధ్వాన స్థితిలో ఉన్న రోడ్లపై ఆందోళనకు పిలుపునిచ్చారు. దీనిపై పెద్ద ఎత్తున డిజిటల్?క్యాంపెయిన్? నిర్వహించారు. ప్రభుత్వంలో కదలిక తీసుకొచ్చారు. అనంతరం అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన కౌలు రైతులకు కుటుంబాలకు ఆర్థిక సాయం చేశారు. దీంతో ప్రభుత్వం కూడా కదిలి కొన్ని కుటుంబాలకు సాయం అందించింది. జనవాణి పేరుతో గ్రీవెన్స్?నిర్వహిస్తున్నారు. అన్యాయానికి, ప్రభుత్వ నిరాదరణకు గురైన కుటుంబాలను కలుసుకోవడం ద్వారా తానున్నాననే ఓ భరోసానిస్తున్నారు. ఇలాంటిదే తాజాగా ప్రజా కోర్టు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది.వారాహి యాత్రల పేరుతో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలతోపాటు విశాఖలో పవన్ పర్యటించారు.? సభలకు పెద్ద సంఖ్యలో అభిమానులు పోటెత్తారు. ఈ సభల్లో సహజ వనరులను అధికార పార్టీ నేతలు దోచుకుంటున్నారని పవన్ దుయ్యబట్టారు. శాంతిభద్రతలు మృగ్యమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ విముక్త రాష్ట్రం కావాలని నినదించారు. సీఎంగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను అర్థించారు. అంతవరకు బాగానే ఉంది. రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. వాటిని ఎలా పరిష్కరిస్తామనేది జనసేనాని చెప్పలేక పోయారు.రాష్ట్ర వ్యాప్తంగా 18 లక్షల మంది కౌలు రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇసుక, సిమెంటు, స్టీలు? ధరలు పెరగడంతో 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు పనుల్లేకవలసపోతున్నారు. నేతన్నల ఆత్మహత్యలు నిత్యకృత్యమయ్యాయి. పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసరాల?ధరలు సగటు ప్రజలకు భరింపశక్యం కావడం లేదు. కరెంటు, రవాణా చార్జీల మోత ఎక్కువైంది. ఓవైపు విశాఖ స్టీల్? ప్లాంటును అమ్మొద్దంటూ కార్మికులు ఆందోళన చేస్తున్నారు. వెనుకబడిన జిల్లాలకు కేంద్రం ప్యాకేజీ ఇవ్వలేదు. పోలవరం అగమ్యగోచరమైంది. విభజన హామీలు ఏమయ్యాయని కేంద్రాన్ని నిలదీసే నాయకులే కనిపించడం లేదు. మొత్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలకు పరిష్కారం చూపడంలో ప్రధాన ప్రతిపక్షాల వైఫల్యం కనిపిస్తోంది. మరి జనసేనాని లక్ష్యం ఎలా నెరవేరుతుందని విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. ప్రశ్నించడానికి పురుడుపోసుకున్నట్లు చెప్పుకుంటున్న పార్టీనే ప్రశ్నలు ఉక్కిరిబిక్కిరి చేయడం విశేషం.

# సైబర్ ముఠా అరెస్టు

విశాఖపట్నం సైబర్ నేరగాళ్ల మోసాలకు విశాఖ పోలీ సులు అడ్డుకట్ట వేశారు. టాస్క్ గేమ్స్ పేరిట ప్రలోభాలకు గురిచేసి మోసాల కు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టు చేశారు. దీనిపై విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ మీడియాకు వివరాలు తెలిపారు.ఈ కేసుకు సంబం ధించి ఇద్దరు సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశామని చెప్పారు.టాస్క్ గేమ్స్ పేరు తో ఈ సంవత్సరం 9 కోట్లకు పైగా కాజేశారని వెల్లడించారు. నిందితులకు మలేషియా నుంచి ఆదేశాలు అందు తున్నట్టు గుర్తించామని పేర్కొన్నారు. టాస్క్ గేమ్స్ పేరుతో మోసం చేస్తున్న ట్టు తమకు ఫిర్యాదులు అందాయనీ రివ్యూ రాస్తే 150 ఇస్తామని తొలుత వల విసురుతారనీ అనంతరం వారిని టెలిగ్రామ్ గ్రూప్ లోకి తీసుకెళ్లి పెద్ద టాస్క్ ల పేరుతో మరింత ప్రలోభపెట్టి 2 వేలతో మొదలుపెట్టి లక్షల రూపా యలు కట్టించుకుంటారనీ సేకరించిన డబ్బును బిట్ కాయిన్ల రూపంలోకి మార్చుకుంటున్నారని వివరించారు.

# ఆర్టీసీ బస్సు, లారీ ఢీ..

## ప్రయాణికులకు గాయాలు

ఏలూరు ఏలూరు జిల్లా కొయ్యలగూడెం పులివాగు వంతెన దగ్గర శనివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొనడంతో పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. శనివారం కావడంతో జంగారెడ్డిగుడెం డిపో నుండి ప్రయాణికులతో వాడపల్లి వెంకటేశ్వర స్వామి గుడికి బస్యసు వెళుతుండగా ఘటన జరిగింది. గాయపడిన వారిని కోయిలగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన వారిని ప్రథమ చికిత్స అనంతరం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి 108 ద్వారా తరలించారు.

## శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపుర నిర్మాణం కొరకు ఎమ్మిగనూరు వాస్తవ్యుల విరాళం



కౌతాళం ఆగష్టు 26 విభారె న్యూస్.శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం రాజగోపురం నిర్మాణం కొరకు ఎమ్మిగనూరు వాస్తవ్యులైన డి సత్యనారాయణ స్వామి రూ 1,00,016 /- చెల్లించి ఉన్నారు. వారికి ముఖ్య అర్చకులు జె నాగరాజు స్వామి, దేవస్థాన సిబ్బంది పూలమాలతో సత్కరించి దర్శనం జరిపించడం అయినది.

## శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానంనకు రాయచూరు వాస్తవ్యుల విరాళం.



కౌతాళం ఆగష్టు 26 విభారె న్యూస్.శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానకు రాయచూరు వాస్తవ్యులైన నారాయణ నాయక్ వెంకమ్మ దంపతుల కుమారులు, కుటుంబ సభ్యులు 13 గ్రాములు, 100 మిల్లి గ్రామ్స్ బంగారు గొలుసు విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధాన అర్చకులైన ఈరప్ప స్వామి,పాలకమండలి సభ్యులు, విజయేంద్ర రెడ్డి మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు..

## సచివాలయ సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించండి

### రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 26 విభారె న్యూస్ :-సచివాలయ సిబ్బంది క్రమశిక్షణతో అప్పగించిన పనులను నిర్దేశిత కాల పరిమితిలోగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి ఆదేశించారు. శనివారం నంద్యాల పట్టణం 31 - 33 వ వార్డు సచివాలయాన్ని, ఆకస్మికంగా తనిఖీ చేసారు. . ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సచివాలయంలో స్పందన కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు .స్పందనకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలిస్తూ ఫిర్యాదులు నిర్ణీత కాల పరిమితిలోపు స్పందన వినతులను పరిష్కరించడంతోపాటు అప్పజెప్పిన రిజిస్టర్లన్నిట్లో నమోదు చేయాలన్నారు. అనంతరం సూరజ్ హ్వాటల్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న కాలువలను డ్రైనేజీ పనులను పరిశీలించారు. కమిషనర్ వెంట మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా మాతృమూర్తి మదర్ థెరిస్సా జన్మదిన వేడుకలు

ఎమ్మిగనూరు ఆగష్టు 26 విభారె న్యూస్.జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జడ రవి మాదిగ ఆధ్వర్యంలో శనివారం నాడు ఎమ్మిగనూరు టౌన్ మల్లెల గార్డెన్ ఆవరణంలో మాతృమూర్తి మదర్ తెరిసా విగ్రహం వెలసిన నేడు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా పూలమాల వేసి,విశ్వ జనానికి జయంతి నివాళులు తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మల్లెల గ్రూప్ అధినేత, అంబేద్కర్ అవార్డు గ్రహీత డాక్టర్ మల్లెలఫ్లెడ్ రాజు,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగలు విచ్చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సేవకు మారుపేరు నిస్సహాయులకు,పేద ప్రజలకు ఆత్మబంధువు, భారతరత్న,నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మాతృమూర్తి మదర్ తెరిసా ఇంతటి సహాయ త్యాగాన్ని చేసి ప్రపంచానికే సేవలకు ఆదర్శంగా నిలవడం జరిగింది.అమ్మ సేవలను రాబోయే రోజుల్లోనూ మరింత ముందుకు తీసుకెళ్తామని కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల మాదిగ,న్యూ లైఫ్ సొసైటీ అధ్యక్షులు సామెల్, విద్యార్థి సంఘ





నాయకుల అజిత్, సుధీర్, సతీష్, గుడికల్ స్వామి దాసు, నాగరాజులు తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాదుల నుంచి దేశాన్ని కాపాడుదాం ..

### పిచ్చి తుగ్లక్ పరిపాలన నుంచి ఆంధ్రప్రదేశ్ ని రక్షించుకుందాం బస్సు యాత్రను జయప్రదం చేయండి

కోసిగి ఆగస్టు 26 (విభారె న్యూస్) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి ప్రజావ్యతిరేక విధానాల నుంచి దేశాన్ని కాపాడుకుందాం, రాష్ట్రాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల చైతన్య యాత్ర జరుగుతుంది. సెప్టెంబర్ 2 తేదీన ఆలూరు లోకి అడుగుపెడుతున్న సందర్భంగా భారీ బహిరంగ ఏర్పాట్లు జరుగుతున్నాయని. ఈ సిపిఐ బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోసిగి మండలం లో సిపిఐ కార్యాలయం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గోడ పత్రికను విడుదల చేశారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఎం గోపాల్ సహాయ కార్యదర్శి ఓంకార్ స్వామి ఏఐఎస్ఎఫ్ మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు ఎస్.ఈరేష్ మాట్లాడుతున్న దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపడుతున్నప్పటి నుంచి ప్రజాస్వామ్యంను కూనిచేస్తూ దేశంలో దాడులను చేస్తూ కులం,మతం అంటూ వారి స్వార్థ రాజకీయాలను చేస్తూ ప్రజల మధ్యన ఉన్న ఐక్యతను పోగొడుతున్నాయని వారు అన్నారు. మణిపూర్ జరిగిన సంఘటన బిజెపి ప్రభుత్వమే పరోక్షకంగా చేయించిందని వారన్నారు కావున ఈ సంఘటనకు బాధ్యత వహిస్తూ నరేంద్ర మోడీ అమిత్ షా మణిపురి సీఎంలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు,దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ గవర్నమెంట్ వ్యవస్థనే రద్దీ చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి కావున వెంటనే ప్రైవేటుపరం ఆపాలని అన్నారు,ఎన్నికల



సమయంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసింది కావున నిరుద్యోగులను ఆదుకోవాలని, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పిచ్చి తుగ్లక్ పరిపాలన కొనసాగుతుందని అధికారం రాకముందు రాష్ట్రానికి ప్రత్యేక హోదా,విభజన హామీలను అమలు కావాలంటే వైసిపి ప్రభుత్వం రావాలని అంటూ అధికారం వచ్చిన అనంతరం తనపై ఉన్నటువంటి కేసులకు లొంగుబడి కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేస్తుందని వారన్నారు. విశాఖ ఉక్కు కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు రాజీనామా చేసి విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ప్రాణ త్యాగం, పోరాటం చేసి సాధించారని కానీ విశాఖ ఉక్కుకి గనులను కేటాయించకుండా నష్టాలు లో ఉందని ప్రైవేట్ పరం చేస్తున్నారు కావున ఈ ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్తామని దేశంలో జరుగుతున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకి కమ్యూనిస్టులు నాంది పలుకుతామని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను చైతన్యం చేసుకుంటూ బస్సు యాత్రకు తరలి వచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో , ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి అంజి సహాయ కార్యదర్శి వీరేష్ స్వచ్ఛ భారత్ కార్మికులు లక్ష్మన్న అబ్రహం ముఖన్న రైతు సంఘం నాయకులు సిద్ధప్ప భీమయ్య ఎల్లయ్య ఉల్లిగప్ప వివిధ నాయకులు పాల్గొన్నారు.

## వీరారెడ్డి గన్ లైసెన్స్ వెంటనే రద్దు చేయాలి

### భూమ అఖిల ప్రియ మాజీ మంత్రి

నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 26 విభారె న్యూస్ :-నంద్యాలలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరులు చేస్తున్న 5 వ రోజు రిలే నిరాహార దీక్షకు టిడిపి మాజీ మంత్రి అఖిలప్రియ సంఘీభావం తెలిపారు. ప్రజల సమస్యలపై పోరాడే పాత్రికేయులు ధర్నా చేసే స్థితికి రావడం ప్రభుత్వానికి,సమాజానికి సిగ్గుచేటన్నారు. సమాజంలో జరిగే అన్యాయాలను, తప్పులను ప్రజల దృష్టికి తీసుకుల్లి చైతన్యవంతులుగా చేసే వారే పాత్రికేయులని అన్నారు. మహానంది మండల విలేకరులపై దాడి చేసిన వీరారెడ్డి అతని అనుచరులపై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అండతో వైసిపి నాయకులు పాత్రికేయులను కొట్టి కాలర్ ఎగరేసుకొని తిరుగుతుండడం సిగ్గుచేటు అనిపిస్తుందని అన్నారు.. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఎవరికి పడితే వారికి గన్ లైసెన్సులు ఎలా ఇస్తున్నారని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ మండిపడ్డారువైసిపి ప్రభుత్వంలో ఎలాంటి వారికి, ఎంతమందికి గన్ను లైసెన్సులు ఇస్తారో చెప్పాలన్నారు??ఎవరిమీదైన రౌడీషీట్, కేసులు ఉంటే వారికి గన్ లైసెన్సులు ఎలా ఇస్తారని ప్రభుత్వంపై మండిపడ్డారు??×ఎమ్మెల్యే సమక్షంలో పాత్రికేయులకు గన్



చూపించి బెదిరిస్తే ఇంతవరకు ఎందుకు గన్ లైసెన్స్ రద్దు చేయలేదో అర్థం కావడం లేదన్నారు??మీడియా మిత్రులను కూర్చొని మాట్లాడుకుందాం అని చర్చలకు పిలవడం ఏంటని ప్రశ్నించారు. ఈ రోజు మీకు వ్యతిరేకంగా ఆర్టికల్ రాస్తే పాత్రికేయులు తన్నించుకొని చూసి చూడనట్టు వెళ్లాలా??అని ఆగ్రహం వ్యక్తం చేశారు?×మహానంది విలేకరులపై దాడి చేసిన వైకాపా నాయకుడు వీరారెడ్డి అతని అనుచరులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి వీరారెడ్డి గన్ లైసెన్స్ ను వెంటనే రద్దు చేయాలని అన్నారుపాత్రికేయులకు న్యాయం జరగకుంటే మా పార్టీ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే వరకు పోరాడుతామని,పాత్రికేయులకు సపోర్ట్ చేయడం నా భాధ్యతగా భావిస్తానని అన్నారు.. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు

## త్రాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే...



కోడుమూరు ప్రతినిధి ఆగస్టు 26 విభారే న్యూస్కర్నూలు మండలం గార్గేయపురం గ్రామంఎస్సీ, ఎస్టీల కాలనీల యందు త్రాగునీటి సమస్య ఉందని స్థానిక సర్పంచ్,ఎంపీటీసీ కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ కి తెలియజేశారు .దీంతో వెంటనే కోడుమూరు ఎమ్మెల్యే స్పందించి ఎమ్మెల్యే నిధులతో బోరు వేయించి,పైపు లైన్ వేయించి,త్రాగునీటి సమస్యను పరిష్కరించారు.నేడు ఆ బోరు,కుళాయి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ హాజరై, బోరును ప్రారంభించారు. తమ కాలనీ లో త్రాగునీటి సమస్య ఉందని కోడుమూరు ఎమ్మెల్యే కి తెలిపిన వెంటనే సమస్యకు పరిష్కార మార్గం చూపిన కోడుమూరు ఎమ్మెల్యే కి వారంతా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏసేపు,ఎంపీటీసీ జ్యోతి లత,సురేష్, ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, జడ్పిటిసి ప్రసన్నకుమార్, వైస్ ఎంపీపీ నెహెమ్యా, మాజీ మండల ఉపాధ్యక్షులు వాసు, సింగిల్ విండో చైర్మన్ వినయ్ కుమార్, రెడ్డి, కౌశిక్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి, శివన్న,శివుడు తదితరులు పాల్గొన్నారు.

## నూతన శిల్ప హాస్పిటల్ మెటర్నిటీ సెంటర్ & ఫెర్టిలిటి క్లినిక్ ను ప్రారంభించిన.. ఎమ్మెల్యే



ఎమ్మిగనూరు పట్టణం మునెప్ప నగర్ లో శిల్ప హాస్పిటల్ అధినేత డాక్టర్ జి.శిల్ప ఎంబీబీఎస్ఎంఎస్ (ఒబిజి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన శిల్ప హాస్పిటల్ మెటర్నిటీ సెంటర్డ ఫెర్టిలిటి క్లినిక్ నుముఖ్య అతిథులుగా శాసనసభ్యులు కె.చెన్నకేశవరెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకులు కె.జగన్మోహన్ రెడ్డిహాజరై శనివారం ప్రారంభించారు.అనంతరం శిల్ప హాస్పిటల్ అధినేత డాక్టర్ జి.శిల్ప ,డాక్టర్ చంద్రకాంత్ లు ఎమ్మెల్యే కె.చెన్నకేశవరెడ్డిని,నియోజకవర్గ సీనియర్ నాయకులు కె.జగన్మోహన్ రెడ్డి లను శాలువా,పూలమాల లతో ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ వై.రుద్రగౌడ్ హాస్పిటల్ ను సందర్శించారు. శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ ఎంపిపి, మైనార్టీ నాయకులు ,కౌన్సిలర్లు,మాజీ టౌన్ బ్యాంకు చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

## సి ఐ యతీంద్ర ను కలిసిన జడ్పిటిసి తిరుమల సేవే నాయక్

ముదిగుబ్బ ఆగస్టు 26 శనివారం ముదిగుబ్బ మండల కేంద్రంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ పి యతీంద్ర పుట్టపర్తి దిశా పోలీస్ స్టేషన్లో సీఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ముదిగుబ్బ సి ఐ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముదిగుబ్బ మండల జడ్పిటిసి తిరుమల సేవే నాయక్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించి శాలువాతో సత్కరించడం జరిగింది ఇందులో ముదిగుబ్బ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు నారాయణస్వామి నాయక్, నాగేంద్రనాయక్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## నారా లోకేష్ పాదయాత్రకు హాజరైన హిందూపూర్ టిడిపి నాయకులు



హిందూపురం ఆగస్టు 26 రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి యువ నేత నారా లోకేష్ చేపట్టిన యువ గలం పాదయాత్ర నేటికీ195 రోజులకు చేరుకున్న సందర్భంగా ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం లో సాగుతున్న నారా లోకేష్ యువ గలం పాదయాత్రకు హిందూపురం నియోజకవర్గం కుచెందిన రాష్ట్ర టిడిపి కార్యదర్శులు ఆర్ఎంఎస్ షఫీ ఉల్లా, కొల్ల కుంట అంజన్నప్ప, ఎస్టీ రామాంజనమ్మలు హాజరై నారా లోకేష్ కు సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా పెనుగొండ నియోజకవర్గం టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సవితమ్మ, వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవుళ్ళ మురళి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గౌస్ మో ద్దిన్ టిడిపి నాయకుడు వెంకటేష్ యాదవ్ లతో కలిసి ఆర్ఎంఎస్ షఫీ ఉల్లా, కొల్లకుంట అంజన్నప్ప, ఎస్టీ రామాంజనేయులు నారా లోకేష్ ను కలిసి ఆయనకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు , నూజివీడు నుండి ముత్తునూరు వరకు సాగిన నారా లోకేష్ యువ గలం పాదయాత్రలో పాల్గొని ఆయనతో నడిచి సంఘీభావం తెలిపారు, ఆనాటి టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో సాగుతున్న అరాచక పాలన గూర్చి ప్రజలకు క్లుప్తంగా వివరిస్తూ రాబోవు ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది అనే విషయాలు ప్రజలకు తెలియజేయడానికి చేపట్టిన నారా లోకేష్ యువ గలం పాదయాత్ర నూజివీడు నియోజకవర్గంలో సాగుతుంది, రాష్ట్రవ్యాప్తంగా నారా లోకేష్ చేపట్టిన యువ గలం పాదయాత్ర నేటికీ 195 రోజులకు చేరుకున్న సందర్భంగా నారా లోకేష్ ను అభినందిస్తూ సజావుగా పాదయాత్ర సాగాలని ఆకాంక్షించిన హిందూపురం పెనుగొండ నాయకులు, వైఎస్ఆర్సిపి అరాచక పాలనకు ఏమాత్రం భయపడకుండా ప్రజలకు అండగా నిలుస్తూ ఎప్పటికప్పుడు వారి సమస్యలపై ఆరా తీయాలని నారా లోనారా లోకేష్ సూచించారు, పెనుగొండ హిందూపూర్ నియోజకవర్గం టిడిపికి కంచుకోటని ఆ కోటను కదిలించడానికి ఎవరు తరం కాదని రాబోవు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పార్టీని బలోపేతం చేయాలని నారా లోకేష్ నాయకులకు సూచించారు,

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**